# పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించొద్దు

- ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను అనుమతించ రాదు
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ఎస్ఎస్‌సి పరీక్షలపై సమీక్ష



పదో తరగతి పరీక్షలపై సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 20 ప్రభాలవార్త:** జిల్లాలో జరుగుతున్న ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి సమస్యలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించ రాదని, పరీక్ష కేంద్రంమొబైల్ జీరో జోన్‌గా మార్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిపార్ట్మెంటల్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో వెబెక్స్ ద్వారాసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే తెలుగు, హిందీ లాంగ్వేజ్ పరీక్షలు ఎటువంటి సమస్యలు లేకుండా విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన పరీక్షలను కూడా అదే విధంగా ఎటువంటి సమస్యలకు తావు ఇవ్వకుండా, జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎటువంటి లోపాలకు, గందరగోళంకు చోటు ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించే ముందు ఖచ్చితంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బాలికలను మహిళా సిబ్బంది ద్వారానే తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. కాపీయింగ్, అవకతవకలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, ప్రజలు గుంపులుగా చేరడాన్ని అనుమతించరాదని చెప్పారు. ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు ప్రారంభం నుంచి ముగింపు వరకు చీఫ్ సూపరింటెండెంట్లుఅప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సందేహాలు లేదా సమస్యలు వచ్చిన వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలనుపంపిణీకి ముందు సరిగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లు లేకుండాపరీక్షలునిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సిఈఓ ఇన్‌చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ఏఎంఓడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## ఆయా శాఖ అధికారులను హెచ్చరించిన గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**అయిజ మార్చి 20, ప్రభాతవార్త:** అధికారులు ఇతర సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. శుక్రవారం అయిజ పట్టణంలో పర్యటించిన కలెక్టర్ ప్రభుత్వ దావఖాన, రైతు సేవ కేంద్రం హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ మరియు కస్తూర్బా పాఠశాలను పరిశీలించారు, ఇందులో భాగంగా ముందుగా పిహెచ్‌సిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లో సరైన సంతకాలు చేయకపోవడం, లీవ్ లెటర్ ఇవ్వకుండా గైర్హాజరు కావడం, సంతకం పెట్టి విధులు నిర్వహించకుండా వెళ్లిపోవడం వంటి పలు కారణాలతో 9 మందికి షోకాజు నోటీసులు ఇవ్వాలని డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయిను ఫోన్లో ఆదేశించారు. ఒకరిని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి ప్రతిరోజు సుమారు వందకు పైగా రోగులు చికిత్స నిమిత్తం వస్తున్నందున వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఎన్సిడి, ఎర్లీ డేట్‌అఫ్‌డెలివరీ, తదితర రిజిస్టర్లను పరిశీలించి రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని –మిగతా4లో..



రైతు ఆగ్రో సేవ దుకాణంలో రికార్డు పరిశీలిస్తున్న కలెక్టర్

# గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి

- గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎంపీడీకే అరుణ

**కోయిలకొండ మార్చి20, ప్రభాతవార్త:** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం కోయిలకొండ మండలం రాజు నాయక్ తండ గ్రామపంచాయతీలోని బండమీది తండాలో నూతనంగా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడపడం కోసం కేంద్ర ప్రభుత్వం మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నీటిని తాగడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి –మిగతా4లో..

## ప్రభుత్వం నుండి ధాన్యాన్ని తీసుకొని దుర్వినియోగం చేసిన

# రైస్ మిల్లులపై ఉక్కు పాదం

■ రిలీక్ ఆగ్రో రైస్ మిల్లు సీజ్



మిల్లును సీజ్ చేస్తున్న తహసీల్దార్, సివిల్ సప్లై డిఎస్ఓ

**వనపర్తి ప్రతినిధి, మార్చి 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో ప్రభుత్వం నుండి ధాన్యాన్ని తీసుకొని దుర్వినియోగం చేసిన రైస్ మిల్లర్లపై ఉక్కు పాదం మోపుతున్నారు. అందులో భాగంగానే శుక్రవారం వనపర్తి మండలం నాచహళ్లి గ్రామంలోని రిలీక్ ఆగ్రో రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించగా ధాన్యం నిల్వలో భారీగా వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించిన స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి సదరు రైస్ మిల్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. వనపర్తి జిల్లాలోని ఎం/ఎస్ రిలీక్ ఆగ్రో ఇండస్ట్రీస్ (ఓపిసి) ప్రైవేట్ లిమిటెడ్ వారికి ప్రభుత్వం రబీ 2022-23 సీజన్‌కు సంబంధించిన ధాన్యం నిల్వలను తమ స్వప్రయోజనాల కోసం వినియోగించుకొని, ప్రభుత్వం కేటాయించిన ధాన్యం 15678.640 ఎంటిఎస్‌కు గాను మిల్లరు 10661.475 ఎంటిఎస్ బియ్యం మరఆడించి ఇవ్వాల్సి ఉండగా కేవలం 1089.288 ఎంటిఎస్ ప్రభుత్వానికి అప్పగించారు. మిల్లులో ఉండాల్సిన మిగిలిన ధాన్యం 14076.746 ఎంటివ్ గాను మిల్లు లో కేవలం 3563.760 ఎంటిఎస్ మాత్రమే ఉండడంతో డిఫాల్ట్ ధాన్యం పై ఎఫ్ఐఆర్ నెంబర్ :163/2024 వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేయడం జరిగింది తెలిపారు. ప్రస్తుతం హై కోర్ట్ తెలంగాణ ఆదేశాల ప్రకారం 10310.091 ఎంటిఎస్ వద్ద బకాయిలకు రూ.31 కోట్లు ప్రభుత్వానికి చెల్లించకుండా తప్పించు కుంటున్నారనే నేపథ్యంలో సంబంధిత మిల్లుకు పలుమార్లు నోటీసులు జారీ చేసి బకాయిలు చెల్లించవలసిందిగా కోరినప్పటికీ సంబంధిత ౖరెస్‌మిల్లు యజమానులు బకాయిలు చెల్లించకుండా తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి చేశారు . ఆర్టి పిటిషన్ను విచారించిన హైకోర్టు సంబంధిత మిల్లర్‌కు అనుకూలంగా ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. అయినప్పటికీ కోర్టు కేసు కోర్టులో ఉందన్న ధీమాతో ఒకవేళ చెల్లించకుండా –మిగతా4లో..

# తహసీల్దార్ కార్యాలయలను పరిశీలించిన కలెక్టర్



తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, మార్చి 20 ప్రభాతవార్త:** ఏదుల, రేవల్లి మండలాల్లో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఏదుల, రేవల్లి మండలాల్లో పర్యటించారు. ఆయా మండలాల్లో నూతనంగా నిర్మించి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న తహసీల్దార్ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ –మిగతా4లో..

# సీఎంను కలిసిన యెన్నం

## కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**మహబూబ్‌నగర్, మార్చి20 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తనను ప్రభుత్వ విప్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తానని, అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అదే విధంగా, మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రితో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యరంగాల పురోగతిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కూడా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, ప్రభుత్వ విప్‌గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండివారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, శాసనసభ ప్రభుత్వవిప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రామారావు, వేముల వీరేశం, శాసనమండలి ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**దేవరకద్ర, మార్చి20 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలించారు. కంప్యూటర్ రూమ్‌ను సందర్శించి ఎన్ని కంప్యూటర్‌లు పనిచేస్తున్నాయితెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులు, డార్మిటరీ, డైనింగ్ హాల్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న పాఠశాలలో కొన్ని గదుల్లో తగినన్ని ఫ్యాన్‌లు పని చేయక పోవడం కలెక్టర్ గమనించారు. విద్యార్థులకు వేసవి లో ఇబ్బంది లేకుండా ఫ్యాన్‌లు అన్ని పని చేసే విధంగా చూడాలని, మౌలిక వసతుల కల్పనకుతగిన చర్యలు తీసుకోవాలనిప్రిన్సిపాల్ శ్రీనివాసులును ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# ఈద్ ఉల్ ఫితర్ ముబారక్

- నేడు రంజాన్ పండుగ
- నెల రోజుల ఉపవాస దీక్ష ముగింపు



నమాజ్ చేస్తున్న చిన్నారి

**దేవరకద్ర, మార్చి 20 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ఈద్గా లో ఉదయం 9.30 గం.లకు ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ నిర్వహిస్తున్నట్లు జామియా మసీద్ కమిటీ ప్రకటించారు. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రెండు పండుగలలో మొదటిది రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్). రెండవది ఈద్‌ఉల్ అధహా(బక్రీద్). ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ పండుగను నారే తక్బీర్ అల్లాహ్ అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహు అల్లాహు అక్బర్, నినాదాలతో ఈద్గా మసీద్ లకు చేరుకొని ప్రత్యేక నమాజులు నిర్వహించి, అత్యంత వైభవంగా జరుపుకోనున్నారు. నెల రోజుల పాటు చేపట్టిన ఉపవాస దీక్షలను నేటితో విడువనున్నారు. ఆకాశతీరంలో శుక్రవారం రాత్రి నెలవంక అగుపించడంతో ముస్లిం ప్రవక్తలు, మత పెద్దలు రంజాన్ పర్వదినాన్ని ప్రకటించారు. భారతదేశంలో ముస్లింల పవిత్ర పండుగ ఈద్ ఉల్ పితర్ నేడు ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ పండుగను నెలవంక దర్శనం తర్వాతే జరుపుకుంటారు. గల్ఫ్ దేశాల్లో నెలవంక కనబడటంతో మార్చ్ 20వ తేదీన గురువారం నాడు ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మన దేశంలో నేడు జరుపుకోనున్నారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం ఈద్ ఉల్ ఫితర్ రోజున ఉపవాసం ఉండకూడదు. అయితే రంజాన్ సమయంలో ఈద్గా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. వివిధ రకాల విద్యుత్ దీపాలతో మసీదులను శోభాయమానంగా అలంకరించి సంతోషాన్ని మిత్రులు కుటుంబ సభ్యులతో పంచుకుంటారు. 30రోజుల పాటు నిర్వహించిన ఉపవాస దీక్షలు ఉపసంహారణే ఈద్‌ఉల్ ఫితర్. అల్లా పెట్టిన కఠోర పరీక్షలను ఎదుర్కొని నియమాలను ఆచరిస్తూ నిండైన ఆత్మవిశ్వాసంతో అరవిరిసిన ఆనందంతో జరుపుకునేదే ఈద్‌ఉల్ ఫితర్ పర్వదినంగా పెద్దలు చెబుతున్నారు. పండుగ నాడు ఎంత పేద వారైనా కొత్తదుస్తులు ధరించి అత్తరు, సుర్మాలు పులముకొని ఈద్గా మస్జిద్ లలో జరిగే సామూహిక ప్రార్థనల్లో పాల్గొంటారు. అక్కడ మత పెద్దలు వినిపించే కుద్బాను భక్తిశ్రద్ధలతో విని భావి జీవితం సుఖసంతోషాలతో గడిచేలా చూడాలని దేవుడు(అల్లా)ను వేడుకొని ప్రార్థన (నమాజ్) చేస్తారు. నమాజ్ అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఆత్మీయతతో ఆలింగనాలు చేసుకుంటారు. ఈ సందర్భాల్లోనే మాటలు మానుకున్న మిత్రులు సైతం ఒక్క ఆలింగనంతోనే దగ్గరైపోతారు. అనంతరం పేదలకు వస్తువులు, బట్టలు, పైసల రూపంలో దాన ధర్మాలు చేస్తారు. కుల, మత బేధం లేకుండా స్నేహితులను తమ ఇళ్లలోకి ఆహ్వానించి సేమియా పాయసం, భోజనాలు వడ్డించి సంతోషభావాలను పంచుకుంటారు. మనసుని దైవచింతనకు ప్రేరేపించే సందర్భం..రోజా ఉపవాస దీక్షలు, ఆత్మీయతను అలింగనం చేసుకునే సత్సంప్రదాయమే రంజాన్‌గా చెప్పుకోవచ్చు.



కౌకుంట్ల ఈద్గా

### షీర్ ఖుర్మా...



రంజాన్ మాసంలో తప్పనిసరిగా తయారు చేసుకునే తీపి వంటకం షీర్ ఖుర్మా. రంజాన్ రోజు ఏ ముస్లీం ఇంటికి వెళ్లినా సేమియా పాయసం సువాసనలు అందరినీ నోరూరి స్తుంది. షీర్ ఖుర్మా లేకుండా రంజాన్ పూర్తి కాదు. పండుగ రోజున నోరు తీపి కావాల్సిందే. సన్నగా ఉండి నోట్లో వేసుకోగానే కరిగిపోయే సేమి యాను ఇష్టపడని వారు ఉండ రేమో. ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ వెళ్లే సమాయానికి షీర్ ఖుర్మా సేవించి నమాజ్‌కి వెళ్తారు.

# పోలీస్ శాఖకు వాహనాలు కీలకం

- అధికారులు, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి
- పోలీస్ శాఖ పేరు ప్రతిష్టలు మరింత పెంచాలి
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్





భూమి పూజలో పాల్గొన్న ఎస్పీ, జిల్లా పోలీస్ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 20 ప్రభాతవార్త:** పోలీస్ శాఖ విధులు సమర్థవంతంగా నిర్వహించడానికి శాఖకు వాహనాల నిర్వహణ అత్యంత కీలకమని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా మోటార్ ట్రాన్స్ పోర్ట్ పూల్‌లో హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) స్థాపన కోసం షెడ్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్య క్రమాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో వాహనాల నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) ఏర్పాటు ద్వారా వాహనాలకు ఆయిల్ మార్పిడి, వాషింగ్ మరమ్మత్తులు సులభంగా, వేగంగా చేయుటకు వీలవుతుందని చెప్పారు. దీనివల్ల వాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, ఫీల్డ్ డ్యూటీలకు వాహనాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చేయవచ్చని వివరించారు. అలాగే, పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సేవలను మరింత మెరుగుపరచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సిబ్బంది అందరూ తమ బాధ్యతలనునిబద్ధతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో అదనపు ఎస్పీఎన్.బి.రత్నం, ఏఆర్అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీ డిసిఆర్‌బి రమణా రెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఎంటిఓ నగేష్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, ఆర్ఐహెచ్‌జిఎస్ అశోక్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

# మంత్రి శ్రీహరి ఇంటి ఎదుట ఆశావర్కర్ల ధర్నా

## రూ.18000 జీతం ఇవ్వాలని డిమాండ్

**మక్తల్ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు రూ. 18వేలు వేతనంగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి ముందు బైఠాయించి ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామ రెడ్డి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గోవిందరాజు, నాగరాజు, మహబూబ్ నగర్ జిల్లాలోని 24 సెక్టర్లు, వనపర్తిజిల్లా నుంచి రెండుమండలాలు మక్తల్ నియోజక వర్గంలోని ఐదు మండలాల సెక్టార్ల ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో మక్తల్‌లోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి మంత్రి వాకిటి శ్రీహరి ఇంటివరకు భారీర్యాలీగా వచ్చిన ఆశావర్కర్ లు మంత్రి ఇంటికి ముందుకు వెళ్లకుండా 100 గజాల దూరంలో ఏర్పాటు చేసిన గేట్లను పోలీసులను తోసుకుంటూ మంత్రి ఇంటిని ఆశావర్కర్లు, ముట్టడించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామ రెడ్డి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గోవిందరాజు, నాగరాజులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశాలపై చిన్నచూపు చూస్తుందన్న ఉద్దేశంతో ధర్నా చేస్తుంటే ఎన్నికల ముందు ఆశావర్కర్లు ప్రవేశపెట్టిన19 డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చి రెండేళ్ల బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నా పాలక ప్రభుత్వం ఇచ్చిన హామీలను అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టలేదన్నారు. ఆశావర్కర్లకు రూ.18వేలు చొప్పున పెంచితే రూ.100 కోట్లు కూడా కావన్నారు. ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదో అర్థంకావడంలేదన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, ఆశావర్కర్లు యూనియన్ అధ్యక్షురాలు బాలమణి, యూనియన్ జిల్లా కార్యదర్శి అనురాధ, సీఐటీయూ జిల్లా నాయకులు నరహరి తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీల అమలు ఎప్పుడు..?

■ కలెక్టరేట్‌ను ముట్టడించిన బిజెపి నాయకులు

**వనపర్తి, మార్చి 20 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించి, సూపరింటెండెంట్‌కు మెమోరాండం సమర్పించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ 2023 ఎన్నికలకు ముందు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నాటి టిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అదనంగా రైతులకు పెట్టుబడి సాయం రైతుబంధు స్థానంలో రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా 15000/ వ్యవసాయ కూలీలకు 12000/, –మిగతా4లో..




కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి శ్రేణులు

# రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

## తాహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



పీహెచ్ సీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**దేవరకద్ర మార్చి 20, ప్రభాతవార్త :** ప్రభుత్వ పిహెచ్‌సికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. దేవరకద్ర మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, (పి.హెచ్.సి) తహశీల్దార్ కార్యాలయంను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా (పి.హెచ్.సి) ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజూ ఎంతమంది అవుట్‌పేషెంట్లు వస్తున్నారు? ఎంత మంది ఇన్‌పేషెంట్లు ఉన్నారు ఔషధాల స్టాక్ సరిపడ ఉన్నదా, పిహెచ్‌సిలో ప్రసూతి సేవలు ఎలా ఉన్నాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో రోజుకు సగటున 150 నుంచి 200 మంది అవుట్ పేషెంట్లు నమోదవుతున్నారని, 5 నుంచి 6 మందికి రోజు వారీగా ఇన్‌పేషెంట్లుగా చికిత్స అందిస్తున్నామని, ప్రతి నెల సగటున 25 నుంచి 30 ప్రసవాలు నిర్వహిస్తున్నామని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు సమయానికి అందించి సురక్షిత ప్రసవాలకు చర్యలు తీసుకుంటున్నట్లు వైద్య అధికారి కలెక్టర్‌కు తెలిపారు. పిహెచ్‌సిలో హై రిస్క్ కేసులు వచ్చినప్పుడు వాటిని గుర్తించిన వెంటనే మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. టీకాల కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించగా ఆసుపత్రిలో తగినన్ని టీకాలు, మందులు అందుబాటులో ఉన్నాయని సిబ్బంది తెలిపారు. ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాల్లో క్రమం తప్పకుండా ప్రతి బుధవారం, శనివారం రోజుల్లో మండలంలోని ఆరు కేంద్రాల్లో టీకాలు ఇస్తున్నట్లు వైద్య అధికారి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జ్వరంతో చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులను కలెక్టర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో పరిశుభ్రతపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా కొనసాగించాలని, ఆసుపత్రి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. తహసిల్దార్ కార్యాలయం తనిఖీ అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ భూభారతి దరఖాస్తులు, భూముల సర్వే, తదితర విషయాల గురించి అధికారులతో సమీక్షించారు. ఏవైనా దరఖాస్తులు 60 రోజులకంటే ఎక్కువ పెండింగ్లో ఉన్నాయా అని అడుగగా, తహశీల్దార్ ఏమి లేవని అన్నారు. ఈ సందర్భంగా కుల, ఆదాయ ధృవపత్రాల జారీ విషయంలో ఎలాంటి పెండింగులు ఉండకుండా వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర తహసిల్దార్ దీపిక, వైద్య అధికారి డా. శరత్ చంద్ర, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సకల జనుల సంక్షేమం కోసమే ఉపవాస దీక్షలు

**రంజాన్ మాసం ముస్లిం సోదరులకు పవిత్రమైనది**

**ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన రావుల**



ఇఫ్తార్ విందులో పాల్గొన్న రావుల

**వనపర్తి, మార్చి 20 ప్రభాతవార్త :** ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎంపి రావుల.చంద్రశేఖర్ రెడ్డి ఉపవాస దీక్ష పరులకు ప్రతి సంవత్సరం అనవాయితీగా పెబ్బేరు జామా మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు. మత పెద్దల ఆశీస్సులు తీసుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మత పెద్దలు ప్రతి సంవత్సరం అనవాయితీగారావుల ఇఫ్తార్ విందు ఇవ్వడాన్ని హర్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా జామే మజీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసారు. ముస్లిం సోదరులు ఆత్మీయ పలకరింపుతో సంప్రదాయ దుస్తులతో రావుల చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సకల జనులు సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన దీక్షలు చేస్తారని కొనియాడారు. పండుగలు ప్రజలలో ఐకమత్యాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పీటిసి విశ్వేశ్వర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి, మండల,పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి, ఎం.రాజశేఖర్, ఎద్దుల సాయి కుమార్, కౌన్సిలర్స్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామంలో పగలే వెన్నెల కాంతులు

**ఫిర్యాదులు చేసినా పట్టించుకోని పంచాయతీ సిబ్బంది, అధికారులు**

**మూడు రోజులుగా నిరంతరం వెలుగుతున్న వీధి బల్బులు**



పట్టపగలు వెలుగుతున్న వీధిలైట్లు

**నారాయణపేట, మార్చి 20 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా మొగ్ధంపూర్ గ్రామంలో పట్టపగలు కూడా వీధి బల్బులు వెలుగుతుండటంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా గ్రామంలోని వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉండగా, దీనివల్ల గ్రామపంచాయతీపై ప్రతి నెల విద్యుత్ బకాయిల భారం పెరుగుతోందని స్థానికులు అంటున్నారు. ప్రతిరోజూ వీధి దీపాలను ఆన్, ఆఫ్ చేయాల్సిన పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే నెలలో రెండోసారి ఈ సమస్య తలెత్తినా, పలుమార్లు తెలియజేసినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయంపై సామాజిక సహ ఉద్యమకారుడు కొనింటి నర్సిములు స్పందిస్తూ, గ్రామంలో పగటిపూట కూడా వీధి బల్బులు వెలుగుతుండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి

**ప్రజా సంక్షేమంపై దృష్టిలేని ప్రభుత్వం : పట్టణ బీజేపీ అధ్యక్షుడు పోషల్ వినోద్**



**నారాయణపేట, మార్చి 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందని, సామాన్య ప్రజల సంక్షేమంపై ఈ ప్రభుత్వానికి ఏమాత్రం దృష్టి లేదని నారాయణపేట పట్టణ బీజేపీ అధ్యక్షుడు పోషల్ వినోద్ విమర్శించారు. గత పాలకుల ఆడంబరాలకు భిన్నంగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన 6 గ్యారంటీలకు సరిపడా నిధులు కేటాయించకుండా ప్రజలను మభ్యపెట్టిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా రైతు సంక్షేమం పేరుతో రైతు భరోసాకు రూ.18,000 కోట్లు, పంట బీమాకు రూ.1,886 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు రూ.3,500 కోట్లు కేటాయించినట్లు చెప్పినా, ఇప్పటి వరకు రైతు రుణమాఫీ అమలు కాలేదని, రైతుబంధు కూడా ఎగవేసిందని విమర్శించారు. మహిళా సాధికారతే లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తప్ప ప్రతి గృహానికి నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంపై ఎటువంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. విద్య, యువత స్వయం సమృద్ధిపై కూడా ప్రభుత్వానికి సరైన దృష్టి లేదని అన్నారు. అలాగే నిరుద్యోగ భృతి కోసం ఎలాంటి నిధులు కేటాయించకపోవడం ద్వారా నిరుద్యోగులను మరోసారి వంచించిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ఫీజు రియాంబర్స్‌మెంట్‌కు కేటాయించిన నిధులు కూడా సరిపోవని ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తానికి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ పూర్తిగా నిరాశపరిచే బడ్జెట్, అట్టర్ ఫ్లాప్" బడ్జెట్‌గా నిలిచిందని పోషల్ వినోద్ పేర్కొన్నారు.

## దాడి, దూషణలపై అట్రాసిటీ కేసు

**బాధితులకు న్యాయం చేస్తాం: డీఎస్పీ వెంకటేశ్వర్లు**

**మిడ్జిల్, మార్చి 20 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బొంపలి రాజేందర్ రెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. వెలుగొమ్ముల గ్రామానికి చెందిన చిమిడి బంగారు, అతని భార్య రజితలను దూషిస్తూ దాడి చేసినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు ఘటనపై స్వయంగా విచారణ చేపట్టారు. ఫిర్యాదు దారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్న ఆయన, దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించి సాక్షులతో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. కేసును సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నాం. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ, కేసు దర్యాప్తు కొనసాగుతోందని, సాక్ష్యాధారాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

## కోయిలకొండలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు




ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కోయిలకొండ మార్చి 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందును ఇవ్వడం జరిగిందని మండల మైనార్టీ అధ్యక్షులు గౌస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముస్లింల పవిత్ర పర్వదినం అయిన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందును మండల కేంద్రంలోని పెద్ద మసీదులో ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు రవి.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రం తేజగౌడ్.కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి.నరేందర్ గౌడ్.యాదవ్‌కుమార్. ఆనందు జగన్‌గౌడ్.రామస్వామి. నాగరాజు .గోపాల్. ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్య రంగాన్ని కేటాయింపుల్లో మొండి చెయ్యి

**పివైఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య**




సమావేశంలో మాట్లాడుతున్న దానయ్య

**గద్వాల మార్చి 20,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రేవంత్ రెడ్డి సర్కార్ వైద్య రంగానికి మొండి చేయి చూపిందని, నిరుద్యోగులను విస్మరించిందని, విద్యార్థులకు నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చెసిందని, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతిపై ఊసే లేదని పి.వై.ల్ నాయకులు ఆరోపించారు.ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యకు కేవలం 8.22 మాత్రమే అని,తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి చూపించిందన్నారు.ప్రభుత్వం విద్యారంగంపై చూపుతున్న నిరక్ష్యానికి నిదర్శనం అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 నిధులు కేటాయిస్తామని ఘనంగా హామీ ఇచ్చినా, ఆ హామీని మళ్లీ విస్మరించారన్నారు.హామీలు ఇచ్చి గాలికి వదిలేసిన ప్రభుత్వం విద్యార్థుల నమ్మకాన్ని ద్రోహం చేసిందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉందని, అలాంటి కీలక రంగాన్ని నిరక్ష ్యం చేయడం అనేది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమే అని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేదని, ఇది విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేసే మోసపూరితమైన బడ్జెట్ అని అన్నారు. నిరుద్యోగులను నిట్ట నిలువ ముంచుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కి త్వరలోనే బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్ , కోళ్ల అంజి, నాగరాజ్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదరంగం మెలకువలు నేర్పండి

**చెస్‌తో ఏకాగ్రత ఆలోచనా శక్తి పెంపు**




మాట్లాడుతున్న అధికారులు

**నారాయణపేట, మార్చి 20 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు ఒకరోజు చదరంగం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఏఎంఓ విద్యాసాగర్, సిఎంఓ రాజేందర్ కుమార్, ఎస్ఓ నాగార్జున రెడ్డి, అంతర్జాతీయ చెస్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా చెస్ కోఆర్డినేటర్ వీరుమల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చెస్ అనేది మేధస్సును పదును పెట్టే సాధనం అని పేర్కొన్నారు. ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ, చెస్ విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించే మానసిక క్రీడ అని అన్నారు. సిఎంఓ రాజేందర్ కుమార్ మాట్లాడుతూ చెస్ ఆడడం వల్ల విద్యార్థులు మొబైల్ వినియోగానికి దూరమై, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకుంటారని తెలిపారు. ఎస్ఓ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, చెస్ ద్వారా లాజికల్ థింకింగ్ పెరిగి, గణితంలో, చదువులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ప్రతి పాఠశాలలో వారానికి కనీసం ఒకరోజు చెస్ ఆటకు కేటాయించాలని అధికారులు సూచించారు. అంతర్జాతీయ చెస్ శిక్షణ నిపుణులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చెస్‌లో ప్రతి కదలిక ముందస్తు ఆలోచనతో ఉండాలని, దీనివల్ల విద్యార్థుల్లో ఓర్పు, ప్రణాళికా దృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. ఆయన ప్రొజెక్టర్ ద్వారా చదరంగం బోర్డు నిర్మాణం, ప్రాథమిక నియమాలు, చెస్ నోటేషన్ విధానం, పోటీలు నిర్వహణ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యులు బొల్లం కృష్ణ కిషోర్, అరుణ్ కుమార్, మలేల మురళీధర్‌లకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. చెస్ శిక్షకులు ప్రవీణ్‌కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెక్స్ బుక్ ఇంచార్జి సాయి నాథ్, జిల్లా కోఆర్డినేటర్ వీరుమల్లేష్, వాలంటీర్ మహిపాల్‌తో పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ బస్టాండ్‌లో ప్రమాద ఘంటికలు

**ట్రాఫిక్ నియంత్రణ లేక ప్రజల్లో ఆందోళన**

**సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజల డిమాండ్**

**ఎండలో బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ**



ట్రాఫిక్ నియంత్రణ లేని మిడ్జిల్ మండలంలోని బస్టాండ్ ఆవరణ

**మిడ్జిల్,మార్చి 20 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం రోజురోజుకు ప్రమాదకరంగా మారుతోంది. గత సంవత్సరం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాన్ని తలపించే విధంగా మళ్లీ అలాంటి ఘటనలు జరుగుతాయనే భయాందోళనలు స్థానిక ప్రజల్లో నెలకొన్నాయి. రహదారిపై నిరంతరం బైకులు, కార్లు, ఇతర వాహనాలు అధిక వేగంతో సంచరిస్తుండడంతో ప్రమాద అవకాశాలు పెరుగుతున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి సిగ్నల్స్ లేదా స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీంతో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు రహదారి దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో వాహనాల రద్దీ మరింత పెరిగి పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది.ఈ నేపథ్యంలో మిడ్జిల్ గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి, కల్వకుర్తి తరహాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా, మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు బస్టాండ్‌లో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో షెల్టర్ లేకుండా బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీరు, కూర్చునే బెంచీలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ప్రయాణికులను మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది. అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## వైద్య రంగంలో మెరుగైన సదుపాయాలు....

**అందుబాటులోకి వచ్చిన న్యూరాలాజీ ప్రైవేట్ హాస్పిటల్**

**శ్రీ జోగులాంబ న్యూరో మహేష్ మల్టీ స్పెషాలిటీ**

**హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**



ఆసుపత్రిలో గల సౌకర్యాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**గద్వాల మార్చి 20, ప్రభాత వార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. వైద్య రంగంలో వివిధ ప్రత్యేకమైన స్పెషలిస్ట్ వైద్య నిపుణులు జిల్లా కేంద్రంలో హాస్పిటల్స్ ప్రారంభిచడంతో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని బస్టాండు ఎదురుగా వున్న పోస్ట్ ఆఫీస్ లైన్ లో నూతనంగా శ్రీ జోగుళాంబ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యము అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. అదేవిదంగా జిల్లా కేంద్రంలో ఈ విధమైన స్పెషలిస్ట్ డాక్టర్లు రావాలని, ఇలాంటి ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు ఎవరు ముందుకు వచ్చిన తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. వైద్య పరంగా జిల్లా ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ వేదవతి వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, సత్యం, బూరెడ్డిపల్లి సర్పంచ్ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, నరహరి గౌడ్ నాయకులు సత్య రెడ్డి, సుదర్శన్, ఆనంద్ గౌడు, లక్ష్మన్న మధు, ప్రవీణ్, నాగ శంకర్, మధు శంకర్, చిరు, పూడూరు చిన్నయ్య, హాస్పిటల్ మేనేజ్మెంట్, విజయభాస్కర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, డాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద సొంత ఖర్చుతో ఏర్పాట్లు

**తౌఫీక్ అహ్మద్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు**



నేడు ఈద్గా వద్ద జరగబోయే
ముస్లింల ప్రార్థనలకు ఏర్పాట్లు చేసిన దృశ్యం

**మక్తల్ టౌన్,మార్చి 20 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని మక్తల్ పట్టణ శివారులోని ఈద్గా వద్ద శనివారం చేయబోయే ప్రార్థనలు పురస్కరించుకొని శుక్రవారం రోజు 16 వ వార్డు స్థానికులు తౌఫీక్ అహ్మద్ తన సొంత ఖర్చులతో ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏటా రంజాన్ సందర్భంగా వేలాది సంఖ్యలో హాజరయ్యే ఈద్గా వద్ద సొంత ఖర్చుతో టెంటు, షామియానులు ఏర్పాట్లు చేస్తున్న తౌఫీక్ అహ్మద్ ను మక్తల్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్యూరి రవికుమార్, స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య, నిరంజన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సర్ఫరాజ్ ,అన్వర్ హుస్సేన్ ,హైదర్ తదితరులు పాల్గొన్నారు.


## అయిజ మజీద్‌లో నమాజ్‌కు హాజరైన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



మజీద్ లో కలెక్టర్ ను సన్మానించిన ముస్లిం పెద్దలు

**అయిజ మార్చి 20, ప్రభాతవార్త;** పట్టణంలోని జామియా మజీద్ నడి మస్జిద్లో రంజాన్ మాసపు చివరి శుక్రవారం నమాజ్ ప్రార్థనలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాజీద్ ముస్లిం మాతపెద్దల సమక్షంలో నమాజ్ నిర్వహించి ప్రార్థనలు చేసుకున్నారు ఈ సందర్భంగ కలెక్టర్ కి మజీద్ కమిటీ సభ్యులు జామియా మస్జిద్ సదర్ సాబ్ ఎండీ ఇస్మాయిల్ మస్జిద్ మత పెద్దలు ఎండీ మహబూబ్ పాషా,వహీద్ బాషా, రహమతుల్లా, 20 వ వార్డు సభ్యులు అందరు కలెక్టర్ ను శాలువా పూలమాలతో సత్కరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే



**దేవరకద్ర,మార్చి 20 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త తెలుగు సంవత్సరమైనా ఉగాది పండుగ రాష్ట్ర ప్రజలందరికీ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు తీసుకు రావాలని ఆకాంక్షి ంచారు.ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 23,24,25 తేదీల్లో ఉచిత మెడికల్ క్యాంపు

**మహబూబ్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త :** క్యూర్ అండ్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు డా.లక్ష్మీ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 23,24,25తేదీల్లో మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలోని క్రౌన్‌గార్డెన్ ఫంక్షన్ హాల్ రోడ్డులో రవి చిల్డ్రన్ హాస్పిటల్ పక్కన క్యూర్‌అండ్‌కేర్ సెంటర్లో స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ, ఆడియో తెరపి,ఆక్యుపేషన్, ఎడ్యుకేషన్, రెమెడియన్, వాయిస్ థెరపీనో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మెడికల్ క్యాంపులో చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు. కానీ ఈ అవకాశాన్ని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 70369 51483, 75697 22233 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ముస్లింలు రంజాన్ తోఫాను సద్వినియోగం చేసుకోవాలి

**ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్**



రంజాన్ తోఫా అందజేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్

**రాజాపూర్, మార్చి 20 ప్రభాతవార్త :** ముస్లింలకు ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ వైస్ చైర్మన్ జవాజి శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ పూజారి శేఖర్, జడ్చర్ల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు రాములు, జంగిర్ ఖాన్, షబ్బీర్ , జంగయ్య, ముస్తఫా, దన్ను, శంషాద్దీన్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర,మార్చి 20 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి నియోజకవర్గ ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి సోదరా భావం దానం మరియు ఐక్యతకు ప్రతీక అన్నారు. ఉపవాస దీక్షలతో పాటు ప్రార్థనలు చేసి మానవత్వాన్ని చాటి పవిత్రమైన నెల రంజాన్ పేర్కొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ ముస్లిం సోదరీమణులకు, ముస్లిం సోదరులకు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి

## సన్మార్గంలో నడిపే సాధనం

### భక్తి భజన సంకీర్తనం : మాజీ ఎంపీ రావుల

**వనపర్తి, మార్చి20 ప్రభాతవార్త:** మనిషిని సన్మార్గంలో నడిపే ఏకైక సాధనం భక్తి భజన సంకీర్తనం అని మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో పలువురు భక్తి భజన సంకీర్తనాపరులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో భక్తి ఒక ప్రత్యేక స్థానముందని అనేక మంది సంకీర్తనాపరులు సమాజ సన్మార్గంలో పయనించడానికి భక్తితత్వంతో చక్కని మార్గం చూపారని వివరించారు. ఇప్పటికీ ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ భజన కీర్తనలకు ప్రాణం పోస్తున్న భజనపరులను ఆయనఅభినందించారు. పెబ్బేరు, కంచిరావుపల్లి, తాటిపాముల, వెంకటాపూర్, జానంపేట, కంబాలాపురం తదితర గ్రామాలకు చెందిన దాదాపు 50మంది కళాకారులను చంద్రశేఖర్‌రెడ్డి శాలువ, జ్ఞాపిక కొత్త సంవత్సర పంచాంగంతో సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు వలస శంకర్‌గౌడ్, బైరోజు చంద్ర శేఖర్, జిల్లా రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్.ఉమామహేశ్వర్, కర్రేస్వామి, వనం రాములు, నందిమల్ల ఆశోక్, కరుణాకర్, దిలీప్ రెడ్డి, సితార వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మతాలు వేరైనా మనమంతా ఒక్కటే

### యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారు వెంకటేష్

**రాజాపూర్, మార్చి 20 ప్రభాతవార్త:** ఇఫ్తార్ విందులు మతాల మధ్య సోదరభావాన్ని పెంచుతాయని, రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు పరస్పర గౌరవం, ఐక్యత, సామరస్యాన్ని బలపరుస్తాయని తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ సంతోష భర్త, బీఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ అన్నారు. శుక్రవారం తిరుమలాపూర్ గ్రామంలో రంజాన్ పర్వదిన వేడుకలను సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ డిప్యూటీ సర్పంచ్ మంత్రి రామచందర్ మాజీ కో ఆప్షన్ సభ్యులు తాహెర్ పాషా, నాయకులు మక్క మల్లయ్య, మహేందర్ రెడ్డి, ఎన్సంతకుమార్, వార్డు సభ్యులు కేతవత్ సంతోష్, కేతావత్ రెడ్యా, మాజీ సర్పంచ్ కుమారుడు పెరుమాళ్ళ వెంకటేష్, కిషోర్ రెడ్డి, వెంకటేష్, ఆజమెని మల్లేష్, శ్రీశైలం, పెరుమాళ్ళ నరసింహ, పెదిరి లక్ష్మణ్, సోహెల్, పి.శ్రీనివాస్, అనిల్ కుమార్, ఎల్లయ్య, సోహెల్, గణేష్ గ్రామస్తులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



**చిన్నంబావి, మార్చి 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూరు, గూడెం, లక్ష్మి పల్లి, పెద్దమారుతో పాటు పలు గ్రామాలలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ తోఫాను అందించారు .వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు ప్రతి సంవత్సరం అందజేసే రంజాన్ తోఫాను ముస్లిం కుటుంబాలకు ముస్లిం మసీదు కమిటీ నాయకులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్, గూడెం గ్రామంలో సుధాకర్ నాయుడు, పెద్ద నరసింహ, కె.రాముడు, వెంకటస్వామి, బిచ్చన్న, డీలర్ వెంకయ్య, నారాయణ, కురుమయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు. రంజాన్ తోఫాలను అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పునూరు ఉప సర్పంచ్ అగ్గనగారి సుదర్శన్ రెడ్డి, వార్డ్ మెంబర్ తగరం శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలు యాదవ్, తెలుగు మధు, తగరం కాన్సిరాం, కందిమద్దిలేటి, మేడిపల్లి ఇంద్రసేనారెడ్డి, తగరం రవి వర్మ, వడ్డేమాన్ విష్ణు, ఇటిక్యాలరామ్మోహన్, పసులభరత్‌యాదవ్, లక్ష్మణ్ యాదవ్, లింగస్వామి, వెంకటేశ్వర్లు, తగరం పెద్ద లక్ష్మయ్య, కత్తి రోబో నరసింహ, వడ్డేమాన్ కుర్మయ్య, తలారి నరసింహ, ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.



**దేవరకద్ర, మార్చి20 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కౌకుంట్ల మండలం పేరూరు గ్రామంలో ముస్లిం సోదర సోదరీమణులకు ప్రత్యేకంగా రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్‌రెడ్డి, పేరూరు సర్పంచ్ శృతి అరవింద్ రెడ్డి లబ్ధిదారులకు తోఫాలనుఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి సహనం దాతృత్వానికి ప్రతీక అని ,ఈ పవిత్ర కాలంలో పరస్పర సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో భక్తులు చేసే ప్రార్థనలు ఫలించి, అల్లా అందరి కోరికలను నెరవేర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణ పేట, మార్చి 20 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా నిడుగుర్తి మజీదు వద్ద పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం మంజూరు చేసిన రంజాన్ తోఫాను సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ సంతోష్, మాజీ ఎంపీటీసీ కృష్ణార్జున రెడ్డి శుక్రవారం మైనార్టీ సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగలను అందరూ సమానంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ధనిక-పేద తారతమ్యం లేకుండా రంజాన్ తోఫా పంపిణీ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మహమూద్, నాయకులు నారాయణరెడ్డి, రాజుగౌడ్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**జడ్చర్ల, మార్చి 20, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ ఫజల్ బండ, ఎర్ర సత్యం కాలనీ (19వ వార్డు)లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కే.సాయిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం శుక్రవారం ఎర్ర సత్యం కాలనీలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. ఖాజా ఇఫ్తిఖార్‌ద్దీన్ అహ్మద్ (అడ్వకేట్), సాజిదా బేగం (కౌన్సిలర్), శ్రీను, అశోక్, కే.శ్రీకాంత్, రామ్‌చందర్, వినోద్, ఖాసర్, హుస్సేన్, ఖాదర్, మొయినుద్దీన్, సత్తార్ ఆశిక్, ఎర్ర ఆనంద్, రహ్మాన్, జి.రేణుక, కే.అరవింధ, లక్ష్మణ్, రాధిక, పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 20 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్ ఉపేందర్ రెడ్డితో కలిసి అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు), డిప్యూటీ ఇంజినీర్లు , హౌసింగ్ శాఖ అధికారులతో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని క్రమం తప్పకుండా ఇంజనీర్లు సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని, రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. ఎక్కడైనా నిర్మాణ పనులుఆగిపోయి ఉంటే, ఎఈలు లబ్ధిదారులను కలిసి వారిని చైతన్యపరచి, అలాగే మేస్త్రీలతో సమావేశం నిర్వహించి నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 10,555 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో 7,898ఇళ్లు మార్కింగ్ చేయబడ్డాయి. మిగిలినవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని గృహ నిర్మాణ అధికారులు వివరించారు. మిగిలినవి ఇందిరమ్మ కమిటీ ల ద్వారా లబ్ధిదారులు వెంటనే గ్రౌండింగ్ చేసుకునేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్లాబ్ స్థాయికి చేరుకున్న ఇళ్ల పనులు ఆలస్యం ఎందుకు అవుతున్నాయని అదనపుకలెక్టర్ ఏఈలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు, మేస్త్రీలు, కార్మికులతోసమావేశాలు నిర్వహించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇసుక లేదా ఇతర నిర్మాణ సామగ్రి కొరత ఉంటే వెంటనే పరిష్కరించాలని, రెవెన్యూశాఖ ద్వారా ఇసుక సరఫరా సులభతరం చేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధిత తహసీల్దార్లకు తగిన సూచనలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి ఇందిరమ్మ ఇల్లు రూ.5 లక్షల వ్యయం కంటే ఎక్కువ కాకుండా ఇంటి నిర్మాణ ప్రణాళికను ఇంజనీర్లు మేస్త్రీలకు సూచించాలని, వారితో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కలిగించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారంలో కనీసం1,300ఇళ్లకు గృహప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టారు. అలాగే జూన్ 2నాటికి మిగిలిన ఇళ్లు పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మహబూబ్‌నగర్‌జిల్లా రాష్ట్రంలో 21వస్థానంలో ఉందని, జూన్ 2 నాటికి టాప్ 5లోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇకపై ప్రతి రోజుఏఈలు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశాలునిర్వహించి పురోగతిని పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



కేజీవీబీలో వంటశాలలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అక్కడి వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు ఎక్కువగా జరిగేలా అవగాహన కల్పించాలని, సబ్‌సెంటర్స్ లోను అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి వార్డులు, ఇతర భవనాల్లో అనవసరమైన ఫర్నిచర్, పాత సామాన్లను వారంలోగా క్లీన్ చేయించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పట్టణంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు స్టాక్ రిజిస్టర్‌ను, ధరల పట్టికను పరిశీలించి రైతులు తమకు కావలసిన ఎరువులను నూతనంగా వచ్చిన యాప్ ద్వారా బుక్ చేసుకునే విధానంపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. రైతు భరోసా దరఖాస్తుకు ఈనెల 25చివరి తేదీ కాబట్టి అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు రైతులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ఈ నెల 22న ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడుతున్నందున రైతు వేదికల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే పట్టణంలోని లోని లక్ష్మీ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. నిర్ణీత గడువులోగా గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్న వారికి ఓటీపీ నెంబర్‌వస్తుందని, నిబంధనలు పాటించకుండా బుక్ చేసుకుంటే ఉపయోగం లేదని అందుకు గల కారణాలు చెబుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఏజెన్సీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రతిరోజు బుకింగ్స్, సిలిండర్ల డెలివరీ, తదితర అంశాల గురించి కలెక్టర్ మాట్లాడారు. వినియోగదారులుఅనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల వద్ద బారులుతీరకుండా వారికి అవసరమైన సమాచారాన్ని అందజేసేందుకు హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్ కు ఆదేశించారు. చివరగా ఐజ కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ వంటగదిలో వండిన పదార్థాలను పరిశీలించి, మెనూ ప్రకారం వంటలు చేయకుంటే తగు చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. డార్మెటరీ మరమ్మత్తులు ఉన్నందున విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యాలయం అభివృద్ధికి అవసరమైతే అదనపు నిధులను మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందజేస్తున్న ఆహారం, ఇతర సౌకర్యాలపై వాకబు చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులుతన దృష్టికి తీసుకురావాలని, తప్పకుండా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు

- ◆ స్నేహం,ఐక్యత,సోదర భావానికి ప్రతీక రంజాన్ పండుగ
- ◆ హిందూ,ముస్లింలు గంగా జమునా తహజీబ్‌లా పండుగలు జరుపుకోవడం తెలంగాణ గొప్పతనం
- ◆ మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి



**మహబూబ్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా.సి.లక్ష్మారెడ్డి ఈద్ ముబారక్ తెలిపారు. నెల రోజుల పాటు అత్యంత నిష్టతో, క్రమశిక్షణతో ఉపవాస దీక్షలు ముగించుకుని జరుపుకునే ఈ పండుగ సమాజంలో శాంతి, సౌభాతృత్వానికి ప్రతీక అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ అల్లాహ్ దీవెనలు కలగాలని పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. రంజాన్ పండుగ మతసామరస్యానికి, సమైక్యతకు ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు. హిందూ, ముస్లింలు గంగా జమునా తహజీబ్‌లా పండుగలు జరుపుకోవడం తెలంగాణ గొప్పతనం అని పేర్కొన్నారు.

## శరవేగంగా 150 పడకల ఆసుపత్రి పనులు

### దసరాలోపు పూర్తి చేయాలని మంత్రి డా. వాకిటి శ్రీహరి ఆదేశం

**మక్తల్ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పాడి, పశుసంవర్ధక డెయిరీ ,క్రీడా, మత్స్య శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి చొరవతో 150 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాబోయే దసరా పండుగలోపు 150 పడకల ఆసుపత్రి పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తికాగా ఆస్పత్రి లోపల ఇంటీరియర్ పనులు ప్రారంభమయ్యాయని, అతి త్వరలోఈ పనులను సైతంపూర్తి చేసి రాబోయే దసరా లోపు మంత్రి శ్రీహరి సూచనల మేరకు ఆస్పత్రిని 100 శాతం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్యూరి రవికుమార్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా, స్థానికంగా మక్తల్‌పట్టణంలోనే అత్యవసర సేవలకు అందుబాటులో ఉండే విధంగా అత్యధిక సదుపాయాలతో, సువిశాల స్థలంలో 150 పడకల ఆసుపత్రి ప్రారంభించడమే కాకుండా అతి తొందరగా పూర్తి చేయిస్తున్న ఘనత మంత్రి డా.వాకిటి శ్రీహరికి దక్కుతుందని, 150 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తిగా మంత్రి వాకిటి శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. వారితోపాటు ఏడవ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, సర్ఫరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఇఫ్తార్ విందులో కుంభం శివకుమార్ రెడ్డి

**నారాయణపేట, మార్చి 20 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరుల కోసం పట్టణంలో ఇఫ్తార్‌విందు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని జామా మస్జిద్ (దర్గా రోడ్డు), లాల్ మస్జిద్ (దర్గా సమీపంలో) వద్ద ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతోపాటు మార్కెట్ చైర్మన్ రాంపురం శివారెడ్డి కూడా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి వారు ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సోదరభావం, శాంతి, పరస్పర గౌరవానికి ప్రతీక అని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల పండుగలను సమానంగా గౌరవిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీ మేనేజర్‌కు షోకాజ్ నోటీస్ జారీ

**దేవరకద్ర, మార్చి 20 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇన్లిర్మాణ ఫోటోలు దశల వారీగా ఆప్‌లో క్యాప్చర్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన దేవరకద్ర మున్సిపాలిటీ మేనేజర్, ఏడవ వార్డ్ అధికారికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. శుక్రవారం దేవరకద్ర పట్టణంలోని 7 వార్డ్‌లో ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 7వ వార్డ్‌లో నిర్మాణం పూర్తి అయి ఉన్న ఇండ్లకు నాల్గవ విడత డబ్బులు రాలేదని లబ్ధిదారులు తెలిపారు. సంబంధిత వార్డ్ ఆఫీసర్ టెక్నికల్ సమస్య ఉందని మున్సిపల్ కమిషనర్‌ను తప్పుదోవ పట్టించి అప్లోడ్ చేయడంలో సుమారు నెల రోజుల నుండి జాప్యం చేయడం కలెక్టర్ గమనించారు. అదే విధంగా ఆప్‌లోటెక్నికల్ సమస్య లేదని కలెక్టర్ స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దశల వారీగా ఫోటోలు ఆప్‌లో క్యాప్చర్ చేయడంలో జాప్యం చేయవద్దని, ఒకవేళ ఫోటోలుక్యాప్చర్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డ్ అధికారులపై క్రమశిక్షణచర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. పట్టణంలో 67 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. మంజూరైన ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా, మున్సిపల్ పరిధిలో వార్డ్ నెంబర్ 7 లో నిర్మాణం పూర్తయి శిరీష, నర్సమ్మ ,లక్ష్మమ్మ లబ్ధి దారుల ఇళ్లను సందర్శించి వారితో మాట్లాడారు. ఇంటి నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు? నిర్మాణానికి ఎంత వ్యయం చేశారు? బిల్లులు సమయానికి అందుతున్నాయా? అనే విషయాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇప్పటివరకు 3,40,000 రూ.లు వచ్చినట్లు తెలిపారు. చివరి దశ బిల్లు ఇంకా పెండింగ్‌లో ఉందని కలెక్టర్ కు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే ఫోటో లు అప్లోడ్ చేయాలని, పెండింగ్ బిల్లులనువిడుదల చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంటమున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపిడిఓ శ్రీనివాస రావు, తహసిల్దార్ దీపిక రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డిలు ఉన్నారు.

## కొల్లాపూర్ ఆర్టీసీ డిపో జేఏసీ కన్వీనర్‌గా సిహెచ్ మద్దిలేటి

**కొల్లాపూర్, మార్చి 20 ప్రభాతవార్త:** కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో కార్మికుల హక్కులకు, ఐక్యతకై సాగుతున్న ఆర్టీసీ డిపోలో యూనియన్లకు అతీతంగా జేఏసీ కన్వీనర్ గా సిహెచ్ మద్దిలేటిని ఎన్నుకున్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మాధవస్వామి దేవాలయంలో ఆర్టీసీ కార్మికులందరూకలిసి ఏకగ్రీవంగా సిహెచ్ మద్దిలేటిని జేఏసీ కన్వీనర్‌గా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మద్దిలేటి మాట్లాడుతూ నాకిచ్చిన ఈ గౌరవం మీకు ఎల్లప్పుడూ 24 గంటలు ఏ విషయానైనా, సలహాదారులతో, మీ అందరి సమన్వయకర్తగా నా బాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తానని, ఈ అవకాశం ఇచ్చినందుకు అందరికీ పేరు, పేరునా ధన్యవాదాలు తెలిపారు. కొల్లాపూర్ డిపోలో ఎన్నో సమస్యలు ఉన్నాయనీ ఆ సమస్యలను అందరిని కలుపుకొని గళం విప్పుతానని జేసీ కన్వీనర్‌గా సిహెచ్ మద్దిలేటి అన్నారు. కొల్లాపూర్ డిపో ఆర్టీసీ కార్మికులు 100 మంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఆదుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రతంగు పాండు రెడ్డి, నారాయణ పేట బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్., గ్రామ సర్పంచ్ ఎం రాము నాయక్, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు, జిల్లా బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు గోవిందు నాయక్, మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, మండల బిజెపి నాయ కులు చెన్నారెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి, రాములు గౌడ్, మల్లు రంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఇబ్రహీంనగర్ వీరేష్, మనోజ్, గురుశేఖర్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీల అమలు ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

ఏకకాలంలోరెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేతులెత్తేశాడని మహాలక్ష్మి పథకంలోనెలకు రూ.2500/గృహలక్ష్మి పథకంలోనెలకు200 యూనిట్ల ఉచిత విద్యుత్ చేయూత పథకంలో వృద్ధాప్య, వితంతు, బీడీ, చేనేత, కల్లుగీత కార్మికుల పెన్షన్2016/ నుంచి 4016/ దివ్యాంగులకు 4016/ నుంచి 6016/ నిరుద్యోగులకు 4016/ నిరుద్యోగ భృతి డిగ్రీ విద్యార్థులకు ఉచిత స్కూటీ కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులంబంగారం జాబు క్యాలెండర్ ద్వారా మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాల భర్తీ బీసీ డిక్లరేషన్ మహిళా డిక్లరేషన్ రైతు డిక్లరేషన్ యూత్ డిప్రెషన్ పేరిటఢిల్లీ నుంచి నాయకులను పిలిపించి హంగామా సృష్టించి అధికారంలోకి వచ్చాడని నేడు సబ్బండవర్గాలను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేసేదాకా బిజెపి పార్టీ వెంటాడుతుందని రేవంత్ రెడ్డి మెడలు వంచైన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయిస్తామని అమలు చేయని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు పాలన కొనసాగించే హక్కు లేదని రాష్ట్రప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలున నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్‌గౌడ్, వారణాసి కల్పన, సీనియర్ నాయకులు సుమిత్రమ్మ, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, బచ్చు రాము, బోయల రాము, ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కోశాధికారి బండారు కుమారస్వామి, కార్యదర్శులు జంగం సురేందర్, కాటమోని కృష్ణ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు, 26 వార్డు కౌన్సిలర్ విజయసాగర్, మోర్చా అధ్యక్షులు అరవింద్, ఓబీసీ మూర్తి, అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు అరవింద్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, సొంత వెంకటేష్, నాగరాజు, కావలి క్రాంతి నాయుడు, రమేష్, వారాల రవి, రాము నాయక్, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం నుండి ధాన్యాన్ని తీసుకొని దుర్వినియోగం చేసిన

## రైస్ మిల్లులపై ఉక్కు పాదం



మిల్లును సీజ్ చేస్తున్న తహసీల్దార్, సివిల్ సప్లై డిఎస్ఓ

(మొదటి పేజీ తరువాయి)

కాలయాపన చేస్తున్నారు. రైస్ మిల్లుల పెండింగ్ బకాయిల పై పలు రాష్ట్రస్థాయి సమావేశాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రులు ఆదేశించి నప్పటికీ సంబంధితరైస్ మిల్లర్లు కాలయాపన చేస్తున్నారని అందువలన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం అమలు చేయ వలసిందిగా సంబంధిత శాఖలకుఆదేశాలు జారీ చేశారు. ఈ మేంకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్థానిక తహసిల్దార్ మిల్లును సందర్శించి ఆయా శాఖల జిల్లా అధికారుల సమక్షంలో రెవెన్యూ రికవరీ చట్టం కింద పంచనామా నిర్వహించి, మిల్లులో ఉన్న 6.6 కోట్ల చరాస్తులను జప్తు చేసినట్లు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయలను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

భవనాల నిర్మాణ నాణ్యత, సౌకర్యాలను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏదుల, రేవల్లి మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలను నూతనంగా నిర్మించిన భవనాలకు షిఫ్ట్ చేసి, అక్కడ నుంచే ప్రజలకు సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనాల్లో ఫర్నిచర్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ఈ నూతన కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని త్వరలోనే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఅన్ని సేవలు అందేలా నూతన కార్యాలయాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏదుల తహసిల్దార్ మల్లికార్జున్, రేవల్లి తహసిల్దార్ సరస్వతి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## క్రీడలకు అత్యంత ప్రాధాన్యత

● రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి

**వనపర్తి, మార్చి 20 ప్రభాతవార్త:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది అనడానికి ఈ యొక్క బడ్జెట్ నిదర్శనం అని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. మరుగున పడుతున్న క్రీడలను , సీఎం కప్ సీజన్ 1, సీజన్ 2నిర్వహిస్తే అశేషంగాక్రీడాకారులొచ్చి పాల్గొనడం జరిగిందన్నారు. అలాగే క్రీడాకారుల ప్రోత్సాహం అందించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా రంగాన్ని బలోపేతానికి పెద్దపీట వేస్తూ.. రాష్ట్ర బడ్జెట్లో క్రీడా రంగానికి రూ.500 కోట్ల రూపాయల కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. యావత్ క్రీడా సమాజమంతా సంతోషం వ్యక్తం చేస్తున్న శుభతరుణం అని కొనియాడారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కోళ్ల వెంకటేష్ మాదిగ

**వనపర్తి, మార్చి 20 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన జాబితాలో అధికార ప్రతినిధిగా దళిత వర్గాల నాయకుడు దళిత ఉద్యమ నేత కోళ్ల వెంకటేష్‌ని ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయం. కొత్త కాపు శివసేనారెడ్డిని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమించిన తర్వాత పూర్తిస్థాయి కమిటీని ఉగాది పండుగ రోజున విడుదల చేశారు. అందులో ఇద్దరు ఉపాధ్యక్షులు ఆరు మంది ప్రధాన కార్యదర్శులు నలుగురు అధికార ప్రతినిధులు 16 మంది కార్యదర్శులు నలు గురుఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌తో కమిటీనివిడుదల చేశారు. విద్యావంతుడు అందరితో కలుపుగోలుగాఉండేనాయకుడు ఉమ్మడిఆంధ్రప్రదేశ్ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ మాదిగ దండోరా ఉద్యమంలో రెండున్నర దశాబ్దాలకు పైగా పోరాటం చేసినటు వంటి ఘనచరిత్ర ఉన్నకోళ్ల వెంకటేష్‌కు పదవి దక్కడం అదృష్టమని చెప్పాలి.

## అనుమతి లేని ట్రాక్టర్లు పట్టివేత

**నారాయణపేట, మార్చి 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా గుట్ట నుండి మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన నారాయణపేటజిల్లా ఎర్గాట్ పల్లిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఊట్కూర్ ఎస్సై రమేష్ కథనం ప్రకారం మండల పరిధిలోని ఏర్గాట్ పల్లి గ్రామ శివారులోని గుట్టల నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్లు ఇద్ది మహేందర్, శివకుమార్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక మొరం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మహేశ్వరీ సమాజ్ మహిళల ఆధ్వర్యంలో గంగౌర్ పూజలు, ఈశ్వర్‌గౌరి విగ్రహాల ఊరేగింపు

**నారాయణపేట, మార్చి 20 ప్రభాతవార్త:** నారాయణ పేట పట్టణ కేంద్రంలో మహేశ్వరీ సమాజ్ మహిళల ఆధ్వర్యంలో గంగౌర్ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌గౌరి మాత విగ్రహాలను పట్టణంలో ఘనంగా ఊరేగించారు. అంతకుముందు సరాఫ్ బజార్‌లోనిబాలాజీ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈశ్వర్‌గౌరి విగ్రహాలతో పాటు నవధాన్యాల మొలకలకు మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఊరేగింపులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనిభక్తి భావాన్ని చాటిచెప్పారు. గంగౌర్ పూజలు కుటుంబ శ్రేయస్సు, ఐశ్వర్యం, దాంపత్య సౌఖ్యానికి సంకేతమని మహిళలు తెలిపారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.